## క్లుప్తంగా

### ట్రాఫిక్ ఏఎస్ఐ సుధాకర్‌కు నివాళి

**నల్లగొండ :** నల్లగొండ ట్రాఫిక్ ఏఎస్ఐ తూడి సుధాకర్(55) సోమవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. సుధాకర్ మృతదేహాన్ని కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్యలు మంగళవారం సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కౌన్సిలర్లు సమద్, ఇబ్రహీం, అనిల్‌రెడ్డి, ఇంతియాజ్‌అలీ, అఫ్జల్‌ఖాన్, నల్లగొండ అశోక్ పాల్గొన్నారు.

**నివాళులర్పించిన ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి**

**నల్లగొండ టూటౌన్ :** ఏఎస్ఐ సుధాకర్ మృతదేహాన్ని నల్ల గొండ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే వెంట మున్సి పల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కౌన్సిలర్ వట్టిపల్లి శ్రీనివాస్, శంషుద్దీన్ తదితరులు ఉన్నారు.

### జాతీయ కవి సమ్మేళనానికి ఎంపిక

**చండూరు :** కరీంనగర్ ఫిలింభవన్‌లో నవంబర్ 5న జరుగనున్న జాతీయ స్థాయి కవి సమ్మేళనానికి చండూరు సాహితీ మేఖలకు చెందిన సభ్యులు నలుగురు మద్దోజు వెంకటసుధీర్‌బాబు, డాక్టర్ ఐ.సచ్చిదానందం, డాక్టర్ ఐ.నిర్మలానందం, డాక్టర్ ఐ.చిదానందం ఎంపికయ్యారు. కవి సమ్మేళనాన్ని తెలంగాణా భాషా సాంస్కృతిక మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు డా.గంటా జలేందర్‌రెడ్డి ప్రారంభించనున్నారని సంస్థ అధ్యక్షుడు డాక్టర్ వైరాగ్యం ప్రభాకర్ మంగళవారం తెలిపారు.

### రోడ్డు ప్రమాదంలో రిటైర్డ్ ఉద్యోగికి గాయాలు

**నల్లగొండ క్రైం :** రోడ్డు ప్రమాదంలో రిటైర్డ్ తహసీల్దార్ మోదుగు శంకర్‌రెడ్డి గాయపడ్డాడు. వివరాలు.. నల్లగొండ పట్టణంలోని శివాజీ నగర్ నుంచి శంకర్‌రెడ్డి మంగళవారం బైక్‌పై వీటీ కాలనీకి వెళ్తుండగా ఎన్‌టీఆర్ విగ్రహం వద్ద క్లాక్ టవర్ నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న స్కార్పియో వాహనం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో శంకర్‌రెడ్డి గాయాలపాలయ్యాడు. కుటుంబ సభ్యుడు కిరణ్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టూటౌన్ ఎస్ఐ నాగరాజు తెలిపారు.

### 5న మంద కృష్ణమాదిగ రాక

**కనగల్ :** ఈ నెల 5న నల్లగొండ పట్టణంలోని మర్రిగూడెంలో నిర్వహించే నియోజకవర్గ సదస్సుకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ హాజరుకానున్నట్లు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా నాయకులు బకరం శ్రీనివాస్ మాదిగ, కందుల మోహన్ మాదిగ తెలిపారు. మంగళవారం వారు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వచ్చే శీతా కాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నవంబర్ 18న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించే మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలన్నారు. దుబ్బ సత్యనారాయణ, మల్లెపల్లి రాంబాబు, ఎంఎస్పీ నల్లగొండ ఇన్‌చార్జ్ బొజ్జ దేవయ్య, బీరెల్లి నరేష్, ఆదిముల్ల అంజయ్య, కోడి యాదయ్య పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి చేయూత

**నార్కట్‌పల్లి :** మండల కేంద్రంలో ఫొటోగ్రాఫర్‌గా పని చేస్తూ మృతి చెందిన ఏళ్ల మల్లేషం కుటుంబానికి మంగళవారం భరోసా పథకం ద్వారా రూ.లక్షా 55 వేల విలువ గల చెక్కును ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు హుస్సేన్, కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్ నల్లగొండలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నార్కట్‌పల్లి మండల ఫొటోగ్రాఫర్స్ సంఘం అధ్యక్షుడు కన్నెబోయిన నర్సింహ, జిల్లా ప్రధాన కార్యదర్శి పసుపులేటి కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి గౌరీదేవి, నరసింహ, కోశాధికారి నీలం శివరాం, పున్న విజయలక్ష్మి, గుమ్మడవెల్లి శ్రీదేవి, సోమ వెంకట్‌రెడ్డి, వెల్లెంల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

### మద్యం పట్టివేత

**నల్లగొండ క్రైం :** ఎన్నికల కోడ్‌లో అమలులో భాగంగా అక్రమంగా నిల్వ ఉన్న, సరఫరా చేస్తున్న మద్యాన్ని పట్టుకుని సీజ్ చేస్తున్నట్లు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ శంభుప్రసాద్, ఏఈఎస్ కిషన్ నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మోత్కూర్ మండలం నుంచి పనకబండ గ్రామం రోడ్డులో మంగళవారం తనిఖీలు చేస్తుండగా నరహరి అనే వ్యక్తి బైక్‌పై రూ.44 వేల విలువైన మద్యం బాటిళ్లను తీసుకెళ్తుండగా పట్టుకుని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

### 'భూపాల్‌రెడ్డి గెలిస్తే మరింత అభివృద్ధి'

**కనగల్ :** నల్లగొండ నియోజవర్గంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డి గెలిస్తేనే నల్లగొండ మరింత అభివృద్ధి చెందుతుందని బీఆర్‌ఎస్ మండల ఎన్నికల ఇన్‌చార్జ్ కటికం సత్తయ్య గౌడ్ అన్నారు. సోమవారం కనగల్ మండల పరిధిలోని తుర్కపల్లి, అమ్మగూడెం, ఎం గౌరారం, లచ్చుగూడెం, కనగల్ గ్రామాల్లో నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎంపీపీ కరీం పాష, జెడ్పీటీసీ చిట్ల వెంకటేశంగౌడ్, వైస్ ఎంపీపీ రాంగిరి శ్రీధర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్లు వంగాల సహదేవరెడ్డి, దోటి శ్రీనివాస్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని యాదయ్యగౌడ్, కదారి కృష్ణయ్య, నాగులవంచ శేఖర్‌రావు, ఆదిమల్ల లింగయ్య తదితరులున్నారు.

# మాయమాటలకు మోసపోవద్దు

- నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

**నల్లగొండ టూటౌన్ :** కాంగ్రెస్ నేతల మాయమాటలు విని మోసపోవద్దని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం నల్లగొండ పట్టణంలోని వివిధ వార్డుల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా సీఎం కేసీఆర్ ఇచ్చిన వాగ్దానాలకు కట్టుబడి రూ.1300 కోట్లతో నల్లగొండను అభివృద్ధి చేశామని, రానున్న ఎన్నికల్లో అభివృద్ధికి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా ప్రజల సంక్షేమానికి కేసీఆర్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు అమలు కాని హామీలను ఇచ్చి ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. వారి మాటలు నమ్మి మోసపోకుండా కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. మూడోసారి బీఆర్‌ఎస్ అధికారంలోకి రాగానే పింఛన్ల పెంపు, బీపీఎల్ కార్డుదారులకు 5 లక్షల ఆరోగ్య బీమా, అర్హులైన మహిళలకు నెలకు రూ.3000 సాయం, రూ.400



నల్లగొండ టూటౌన్ : ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

లకే గ్యాస్ సిలిండర్ ఇస్తామన్నారు, రెండోసారి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మారగోని గణేశ్, ఆవుల రాములు, అంజిబాబుయాదవ్, రావుల శ్రీనివాసరెడ్డి, నరసింహారెడ్డి, రామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

**బీఆర్‌ఎస్‌లో చేరిక**

తిప్పర్తి మండలంలోని సర్వారం గ్రామానికి చెందిన తగుళ్ల శ్రీను ఆధ్వర్యంలో 200 కుటుంబాలవారు మంగళవారం నల్లగొండ పట్టణంలో ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్‌రావు, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం పల్లె ప్రగతి నిధులతో గ్రామాలను అభివృద్ధి చేసిందని తెలిపారు. ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న బీఆర్‌ఎస్ పార్టీని మూడోసారి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ చీర పంకజ్‌యాదవ్, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, తిప్పర్తి మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, లొడంగి గోవర్ధన్, కందుల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

**కంచర్ల సతీమణి రమాదేవి ఎన్నికల ప్రచారం**

నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సతీమణి కంచర్ల రమాదేవి నల్లగొండ పట్టణంలోని 47 వ వార్డులో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జ్ సింగం రామ్మోహన్, చకిలం వేణుగోపాలరావు, వీరారెడ్డి, చక్రపాణి, రాజేష్, శ్రీనివాస్, సింగం లక్ష్మి, చకిలం సంధ్యారాణి, మాలే శరణ్యరెడ్డి, మందడి లక్ష్మమ్మ, యాట జయప్రద, శ్రీలత, కంచర్ల విజయ, సరోజ పాల్గొన్నారు.

## 'కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలకు బుద్ధి చెప్పాలి'

**నల్లగొండ టూటౌన్ :** మాయమాటలు చెప్పి మోసం చేసే కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలకు రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మంగళవారం నల్లగొండలోని ఎల్లమ్మగుడిలో పూజలు చేసి మర్రిగూడలో గడప గడపకు బీజేపీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే రాష్ట్రం అభివృద్ధి వైపు పరుగులు పెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దీపంగి జగ్జీవన్, బుర్ర నగేష్, ఆవుల మధు, ఏరుకొండ హరి, గాలి శ్రీనివాస్, వెంకటేష్, సురేష్, కోటి పాల్గొన్నారు.

**అభివృద్ధిని విస్మరించిన ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి**

నల్లగొండ పట్టణంలోని 11వ వార్డుపై ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి వివక్ష చూపించి అభివృద్ధిని విస్మరించారని బీజేపీ పట్టణ అధ్యక్షుడు కంకణాల నాగిరెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేవరకొండ రోడ్డు విస్తరణ కోసం ప్రభుత్వం నుంచి మంజూరైన నిధులను ఎమ్మెల్యే మిర్యాలగూడ రోడ్డుకు దారి మళ్లించారని ఆరోపించారు. ప్రతిపక్ష కౌన్సిలర్లు ఉన్నచోట అభివృద్ధిపై వివక్ష చూపారన్నారు. ఆయన వెంట ఏరుకొండ హరి తదితరులు ఉన్నారు.

**బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం**

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కన్మంతరెడ్డి శ్రీదేవిరెడ్డి అన్నారు. మంగళవారం నల్లగొండలోని 12వ వార్డులో ఇంటింటికి బీజేపీ, గడపగడపకు అభివృద్ధి కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. నల్లగొండ నవ నిర్మాణ అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉందని తెలిపారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంచర్ల విద్యాసాగర్‌రెడ్డి, చింత ముత్యాల్‌రావు, దాసోజు యాదగిరిచారి, పాశం శ్రీనివాసరెడ్డి, కిషన్, యాట మధు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌లకు ఓటు అడిగే హక్కు లేదు

**మాడుగులపల్లి :** కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలకు ఓటు అడిగే హక్కు లేదని ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ (ఏఐఎఫ్‌బీ) నల్లగొండ ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి రామరాజు అన్నారు. మాడుగులపల్లి మండలంలోని దాచారం, చెరువుపల్లి గ్రామాల్లో మంగళవారం గడగడపకు తిరిగి ఆయన ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్లగొండ నియోజకవర్గ ప్రజలు ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీని ఆదరించి బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఇంటికి పంపాలన్నారు. నిస్వార్థంగా సేవ చేయాలనే తపనతో రాజకీయాల్లోకి వచ్చే వారికి అండగా ఉండాలని కోరారు. నల్లగొండ ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు.

# ఇందిరాగాంధీకి ఘన నివాళి



చండూరు : ఇందిరాగాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



మునుగోడు : నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



నార్కట్‌పల్లి : నివాళులర్పిస్తున్న నాయకులు

**నల్లగొండ :** మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతిని నల్లగొండ పట్టణంలోని ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఇందిరాగాంధీ చిత్రపటానికి నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కనగల్ మండల అధ్యక్షుడు గడ్డం అనూప్‌రెడ్డి, కౌన్సిలర్లు బొజ్జ శంకర్, బోగరి ఆనంద్, ఖయ్యూం బేగ్, భిక్షంయాదవ్, దేవుని మల్లయ్య, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, మామిడి కార్తీక్ పాల్గొన్నారు.

**చిట్యాల :** మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చిట్యాల పట్టణంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి రాష్ట్ర శాసన మండలి మాజీ వైస్ చైర్మన్ నేతి విద్యాసాగర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన అనంతరం మొదటిసారిగా చిట్యాలకు వచ్చిన సందర్భంగా నేతి విద్యాసాగర్‌కు కాంగ్రెస్ పార్టీ చిట్యాల మున్సిపాలిటీ అధ్యక్షుడు జడల చిన మల్లయ్య ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం అంబేద్కర్, జగ్జీవన్‌రామ్, పూలే విగ్రహాలకు ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు దుబ్బాక నర్సింహారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, పోకల దేవదాసు, శేపూరి యాదయ్య, గార్లపాటి చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు అంతటి వెంకటేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**చండూరు :** మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతిని చండూర్ మున్సిపల్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వడ్డేపల్లి భాస్కర్ సాగర్, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి గండూరి నరసింహ, జిల్లా ప్రధాన కార్యదర్శి పన్నాల లింగయ్య, ఐఎన్‌టీయూసీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు మహమ్మద్ రఫీ, ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షుడు ఇరిగి శంకర్, ఐఎన్టీయూసీ పట్టణ అధ్యక్షులు సైదులు తదితరులు పాల్గొన్నారు.

**మునుగోడు :** ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా మునుగోడులోని అంబేద్కర్ చౌరస్తాలో ఆమె చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురిగి నర్సింహగౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కిష్టాపురం ఎంపీటీసీ భీమనపల్లి సైదులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, పట్టణ అధ్యక్షుడు యాసరాని దినేష్, దోటి వెంకటేశ్వర్లు, మహేష్‌గౌడ్ పాల్గొన్నారు.

**నార్కట్‌పల్లి :** మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతిని మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఇందిరాగాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు అల్లుబెల్లి రవీందర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పాశం శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ సామ నరేందర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య, మాజీ ఎంపీటీసీ ఐతరాజు యాదయ్య, మాజీ సర్పంచ్ పుల్లెంల అచ్చాలు, జేరిపోతుల భారత్, అల్లుబెల్లి వివేకానందరెడ్డి, రాధారాపు భిక్షం, సట్టు సత్తయ్య, వేముల నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు సేవలపై అవగాహన

**కేతేపల్లి :** ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు (ఏపీజీవీబీ) ద్వారా అందిస్తున్న సేవలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని రీజినల్ కార్యాలయ నోడల్ ఆఫీసర్ రాజశేఖర్ కోరారు. ఏపీజీవీబీ కేతేపల్లి బ్రాంచ్ ఆధ్వర్యంలో మంగళవారం కేతేపల్లిలో ఆర్థిక అక్షరాస్యతపై కళాజాతా ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఖాతాదారులు నగదురహిత లావాదేవీల నిర్వహణపై అవగాహన కలిగి ఉండాలన్నారు. రైతులు, మహిళా సంఘాల సభ్యులు బ్యాంకుల నుంచి పొందిన రుణాలను సకాలంలో చెల్లించి వడ్డీ రాయితీ పొందాలన్నారు. సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులకు తమ బ్యాంకు ఖాతా వివరాలు చెప్పవద్దన్నారు. ఈ సందర్భంగా పీఎం జీవనజ్యోతి బీమా యోజన, సురక్షబీమా యోజన, జనరల్ ఇన్సూరెన్స్, ఏటీఎం కార్డులు, అటల్‌పింఛన్ యోజన, ఆన్‌లైన్ బ్యాంకింగ్ విధానం, పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలపై కళాకారులు బుర్రకథ రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎఫ్ఎల్‌సీ కౌన్సిలర్ జగదీశ్, బ్యాంకు మేనేజర్ పెంటయ్య, సిబ్బంది అశోక్‌రెడ్డి, నగేష్, జ్యోతి, కళాకారులు విజయ్, రాజేష్, చరణ్ పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచార ద్విచక్ర వాహనం ప్రారంభం



ద్విచక్ర వాహనాన్ని ప్రారంభిస్తున్న గుమ్ముల మోహన్‌రెడ్డి

**నల్లగొండ :** కాంగ్రెస్ పార్టీ నల్లగొండ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కోసం ప్రత్యేకంగా తయారు చేసిన ద్విచక్ర ప్రచార వాహనాన్ని ఎంపీ క్యాంపు కార్యాలయంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బుర్రి శ్రీనివాసరెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి ప్రారంభించారు. పెద్ద సూరారం గ్రామ శాఖ అధ్యక్షుడు పిల్లి యాదగిరి తన వాహనాన్ని ప్రచారం కోసం ప్రత్యేకంగా తయారు చేయించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, పాండు, వెంకన్న, వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాలకు సంక్షేమ పథకాలు

- నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**కట్టంగూర్ :** సీఎం కేసీఆర్ పాలనలో సబ్బండ వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మంగళవారం కట్టంగూర్ మండలంలోని పామనగుండ్ల, ఎరసానిగూడెం గ్రామాల్లో ఆయన ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ ఎన్నికల మేనిఫెస్టోను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీలు రాష్ట్రాన్ని నాశనం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ నాయకులు చెప్పే మోసపూరిత మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ తరాల బలరాములు, పీఏసీఎస్ చైర్మన్ నూక సైదులు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఊట్కూరు ఏడుకొండలు, సర్పంచ్‌లు వడ్డె సైదిరెడ్డి, సిలిగిరెడ్డి వినోదశేఖర్‌రెడ్డి, ఉప సర్పంచ్‌లు చెరుకు నర్సింహ, ఆకిటి వెంకన్న, గ్రామ శాఖ అధ్యక్షులు గుండాల శ్రీను, రామచంద్రు పాల్గొన్నారు.

**ఎస్ఎస్‌యూఐ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరిక**

**నార్కట్‌పల్లి :** మండల పరిధిలోని పలువురు ఎస్ఎస్‌యూఐ నాయకులు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో మంగళవారం బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలన్నారు. పార్టీ కోసం పనిచేసే వారికి ఎల్లప్పుడు గుర్తింపు ఉంటుందన్నారు.



నార్కట్‌పల్లి : మాట్లాడుతున్న చిరుమర్తి లింగయ్య

పార్టీలో చేరినవారిలో తొగరవెల్లి నాగరాజ్, బంధారపు సాయి, రాచకొండ సాయికుమార్, ప్రజ్ఞాపురం అశోక్, ప్రవీణ్, జక్కలపూడి మహేష్‌లతో పాటు మరో 100 మంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దుబ్బాక పావనిశ్రీధర్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు దోసపాటి విష్ణు, పసునూరి శ్రీనివాస్, మట్టిపల్లి రాజు, పుల్లెంల మహేష్, నడింపల్లి నరేష్, మహేష్, జినకల కార్తీక్, పుల్లెంల వెంకన్న, జిట్ట వెంకన్న, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

**మాధవ ఎడవల్లి, పోతనేనిపల్లిలో ప్రచారం**

నార్కట్‌పల్లి మండలంలోని మాధవ ఎడవల్లి, పోతనేనిపల్లి గ్రామాల్లో మంగళవారం సాయంత్రం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, ఎంపీటీసీ బొక్క కనకమ్మ భూపాల్‌రెడ్డి, సర్పంచ్ ఆదిమల్ల లింగస్వామి, నర్సింహ, సత్తిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గెలుపునకు కృషి చేస్తాం

**కనగల్ :** నల్లగొండ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి గెలుపునకు కృషిచేస్తామని మాజీ ఎంపీపీ, మాజీ జెడ్పీటీసీ మందడి రాంచంద్రారెడ్డి, మాజీ ఎంపీపీ కోయగూర అంజిరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గతంలో కొన్ని అభిప్రాయ భేదాలతో కాంగ్రెస్ నుంచి బీఆర్‌ఎస్ చేరామన్నారు. ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డికి కనీస రాజకీయ అనుభవం, విషయ పరిజ్ఞానం లేదన్నారు. ఇక నుంచి కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగనున్నట్లు పేర్కొన్నారు. గతంలో నల్లగొండ అసెంబ్లీ బరిలో ఎన్‌టీ రామరావుపై కాంగ్రెస్ అభ్యర్థిగా నిలబడి రాంచంద్రారెడ్డి ఓటమి పాలయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ నర్సింగ్ సునితాకృష్ణయ్యగౌడ్, మాజీ సర్పంచ్ జగాల్‌రెడ్డి, మాజీ కో ఆప్షన్ మెంబర్ హఫీజ్, మాజీ సర్పంచ్ గోగు యాదయ్య, ఉప సర్పంచ్ పెద్దులు, శ్రవణ్, రమేష్ పాల్గొన్నారు.

# వేముల వీరేశం భారీ మెజార్టీతో గెలవడం ఖాయం

- శాసన మండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్

**నకిరేకల్ :** నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని ఇప్పటికే తేలిపోయిందని శాసన మండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్ అన్నారు. ఇటీవల కాంగ్రెస్‌లో చేరిన తరువాత ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్ రావు దంపతులతో కలిసి మంగళవారం ఆయన నకిరేకల్‌కు విచ్చేశారు. వారికి నకిరేకల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు భారీ బైక్ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. స్థానిక పద్మానగర్ జంక్షన్ నుంచి భారీ బైక్ ర్యాలీతో ప్రచార రథంపై ప్రజలకు అభివాదం చేస్తూ ర్యాలీ నిర్వహించారు. క్రేన్ సహాయంతో భారీ గజమాలతో వారిని సత్కరించారు. అనంతరం మెయిన్ సెంటర్‌లో ప్రచార రథంపై నేతి విద్యాసాగర్ ప్రసంగించారు. తాను నకిరేకల్ నియోజకవర్గం నుంచి రెండుమార్లు ఇండిపెండెంట్‌గా పోటీచేసి ఒక్కరూపాయి ఖర్చు పెట్టకుండా 25 వేల ఓట్లు సాధించానని, గెలవకపోయినా సత్తా చాటానని అన్నారు. అప్పట్లో దివంగత సీఎం వైఎస్సార్ సూచన మేరకు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తనను సంప్రదించి చిరుమర్తి లింగయ్యకు కాంగ్రెస్ టికెట్ ఇప్పిస్తే గెలిపించానని గుర్తు చేశారు. తన సహకారంతో గెలిచిన చిరుమర్తి లింగయ్య తనపై విమర్శలు చేయడం బాధించిందన్నారు. నకిరేకల్ కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశం మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా గెలిచాక నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు, అయిటిపాముల లిఫ్ట్ పనులు పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కట్టంగూరు ఎంపీపీ జెల్లా ముత్తిలింగం, నకిరేకంటి ఏసుపాదం, పన్నాల రమ్మ పన్నాల రాఘవరెడ్డి, గాజుల సకన్య, బోళ్ల వెంకట్‌రెడ్డి, యాసా కరుణాకర్‌రెడ్డి, లింగాల వెంకన్న, మాధవరెడ్డి, ఉశయ్య, నర్సింహ యాదవ్, కంపసాటి శ్రీనివాస్, గాదగోని కొండయ్య, నకిరేకంటి నరేందర్, మాదగోని సైదులు, బొజ్జ చిన వెంకులు తదితరులు పాల్గొన్నారు.



నకిరేకల్ : మాట్లాడుతున్న నేతి విద్యాసాగర్

**కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేయాలి**

**కట్టంగూర్ :** కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నాయకులు కార్యకర్తలు సమష్టిగా కృషిచేయాలని శాసన మండలి మాజీ డిప్యూటీ చైర్మన్ నేతి విద్యాసాగర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరి మొదటిసారిగా హైదరాబాద్ నుంచి నకిరేకల్ వెళ్తున్న ఆయనకు మంగళవారం కట్టంగూర్‌లో కాంగ్రెస్ నాయకులు గజమాల వేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశంను భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్య, సర్పంచ్ చెనగోని సతీష్, మాజీ జెడ్పీటీసీ సుంకరబోయిన నర్సింహ, ఎంపీటీసీ మాద యాదగిరి, శేరి ఛత్రపతి, కొండ లింగస్వామి, చెవుగోని సాయిలు, ఐతగోని నర్సింహ, చెరుకు యాదగిరి, ముక్కాముల శేఖర్, నర్సింగ్ దుర్గయ్య, శ్రీను ఉన్నారు.

**కాంగ్రెస్ పార్టీదే రాష్ట్రంలో అధికారం**

**నకిరేకల్ :** తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ త్వరలో రాష్ట్రంలో అధికారంలోకి రాబోతుందని కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ అభ్యర్థి వేముల వీరేశం అన్నారు. మంగళవారం నకిరేకల్ మండలం చందంపల్లి, నెల్లిబండ, గొల్లగూడెం గ్రామాల్లో వీరేశం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ తెచ్చిన ఆరు గ్యారంటీ స్కీంలు అందరికీ మేలు జరిగేలా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నకిరేకంటి ఏసుపాదం, యాసా కరుణాకర్‌రెడ్డి, నూకల రఘునందన్‌రెడ్డి, మాదగోని సైదులుగౌడ్, యానాల శేఖర్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, చిర్రబోయిన శ్రీనివాస్, గాదగోని కొండయ్య, నకిరేకంటి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న జ్యోతిష్

**మునుగోడు :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలోని పేదరిక నిర్మూలన కోసం అమలు చేయనున్న ఆరు గ్యారంటీలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించాలని యువజన కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ డోరు టూ డోర్ క్యాపనింగ్ ఇన్‌చార్జ్ జ్యోతిష్ కోరారు. మంగళవారం మునుగోడులోని రాజగోపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో జ్యోతిష్ పాల్గొని మాట్లాడారు. మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గెలుపునకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. ముందుగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి వెలిసేటి సురేష్, భువనగిరి జిల్లా అధ్యక్షుడు బర్రె నరేష్, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు పెద్దగోని రమేష్ గౌడ్, నరేందర్, మనీసాయి, పూర్ణప్రసాద్, ఉదయ్, వెంకటేష్, బంగారం అంజి, ఉదయ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సమైక్యతా దినోత్సవం

**రామగిరి(నల్లగొండ):** సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా నల్లగొండలోని ఎన్జీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ సమైక్యతను చాటిచెప్పేలా ఎన్ఎస్ఎస్ వలంటీర్లు రన్ ఫర్ యూనిటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఉపేందర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ఇ.యాదగిరిరెడ్డి, ఎమ్. వెంకట్‌రెడ్డి, కె.శివరాణి, పీడీ కె.మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

**నకిరేకల్ :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ కె. చంద్రశేఖర్, వైస్ ప్రిన్సిపాల్, డాక్టర్ వి.శేఖర్, రాజనీతి శాస్త్ర విభాగం లెక్చరర్ జి. మధుసూదన్‌రెడ్డి, అధ్యాపకులు కె. హబీబ్ జానీ, సురేందర్, జానయ్య, శ్రీనివాస్, శివ శంకర్, ఎస్.శంకర్, నరసింహచారి తదితరులు పాల్గొన్నారు.




నల్లగొండలో ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ వలంటీర్లు

**శాలిగౌరారం :** సర్దార్ వల్లభాయ్ పటేల్ 149వ జయంతి వేడుకలు మంగళవారం శాలిగౌరారం మండలంలో ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని వల్లభాయ్‌పటేల్ విగ్రహానికి టీటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చామల వెంకటరమణారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో శ్రీను, చంద్రయ్య, వెంకన్న పాల్గొన్నారు.

## కళాశాల ప్రిన్సిపాల్‌ను తొలగించాలని వినతి

**నల్లగొండ టౌన్ :** మహిళా లెక్చరర్‌ను వేధిస్తున్న హాలియా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌ను సర్వీసు నుంచి తొలగించాలని కోరుతూ మంగళవారం ఎస్ఎఫ్ఐ నాయకులు జిల్లా ఇంటర్ విద్యాధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు కుంచం కావ్య మాట్లాడుతూ హాలియా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మహిళా లెక్చరర్‌ను వేధించడం సరికాదన్నారు. కళాశాలకు చెందిన ఫిజిక్స్ లెక్చరర్ ప్రిన్సిపాల్ మీద ఇంటర్ బోర్డు కార్యదర్శితోపాటు విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి ఫిర్యాదు చేసిందన్నారు, హాలియా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేశారన్నారు. గతంలో కూడా ప్రిన్సిపాల్‌పై పలు ఆరోపణలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్, కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల ఇంటింటి ప్రచారం

**కేతేపల్లి :** మండలంలోని ఇనుపాముల, కొండకిందిగూడెం గ్రామాల్లో మంగళవారం కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశంను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బొజ్జ సుందర్, అల్లి అంజన్‌యాదవ్, డి.సాయిరెడ్డి, బి.దయాకర్‌రెడ్డి, టి.సాగర్, టి.జితేందర్ పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీలో చేరిక**

**నల్లగొండ :** మాడుగులపల్లి మండలంలోని చెర్వుపల్లి గ్రామానికి చెందిన 15 కుటుంబాలు మంగళవారం నల్లగొండ పట్టణంలోని ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో వడ్డే సైదిరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, తిప్పర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జూకూరి రమేష్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరినవారిలో అల్లంపల్లి ముత్తయ్య, పాల్వాయి వెంకన్న, మామిడి సాగర్, తీగల సైదులు, దైద మమత, రెముడాల శ్రీను, తీగల సరిత, తీగల జానయ్య, తీగల సంధ్య, కల్పన తదితరులు ఉన్నారు.

**కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి**

**మర్రిగూడ :** కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నక్క తిరుపతయ్య పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఇందిరాగాంధీ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కొట్టం శ్రీనివాస్‌యాదవ్, సిద్దాపురం జంగయ్య, బండ యాదయ్య, సుధాకర్ రావు, పగిళ్ల యాదయ్య, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ సిరిపంగి శ్రీనివాస్, శ్రీనునాయక్, బన్సిపాల్, ఇబ్రహీం, నజీర్, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిట్ ఇండియా రన్

**నల్లగొండ :** భారత ఆహార సంస్థ నల్లగొండ డివిజన్ కార్యాలయంలో ఉద్యోగులు మంగళవారం ఫిట్ ఇండియా స్వచ్ఛతా ఫ్రీడమ్ రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పెద్దబండలోని ఎఫ్‌సీఐ గోదాంల నుంచి కలెక్టరేట్ జంక్షన్ వరకు ఫిట్ ఇండియా రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ ప్రసాద్, శ్రీనివాసరావు, వాగ్యా, జయకుమార్, పీఆర్ఓ సతీష్‌రెడ్డి అధికారులు పాల్గొన్నారు.